Registered No. HSE-49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 17] AMARAVATI, THURSDAY, 7th FEBRUARY, 2019.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 7th February, 2019.

## L. A. BILL No. 17 of 2019.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH RIGHTS IN LAND AND PATTADAR PASS BOOKS ACT, 1971.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India as follows:-

1. (1) This Act may be called the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Act, 2019. *Short title and commencement.*

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

2. In the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971 (herein after referred to as the Principal Act) in section 2. *Amendment of Section2.*

(i) The existing clause (1) shall be renumbered as clause (1-f). *Act No. 26 of 1971.*

(ii) Before the clause(1-f), as so renumbered, the following clauses shall be inserted, namely,-

"(1). "Bhudhaar" means the unique identification number assigned to any parcel of land, as contained in the Record of Rights, in such manner as may be prescribed;

(1-a). "Bhudhaar Card" means a document prepared in such format as may be prescribed describing describing a parcel or parcels of land as contained in the Records of Rights, and specifying the Bhudhaar Number or Numbers assigned to such parcel or parcels, along with the stamp of date and time at which such card has been prepared, and, includes e-Bhudhaar Card and m-Bhudhaar Card;

(1-b). "e-Bhudhaar Card" means a Bhudhaar Card which is generated and maintained in an electronic form;

(1-c). "m-Bhudhaar Card" means a Bhudhaar Card which is generated and maintained in an electronic form and which can be downloaded and used on a mobile device;

(1-d). 'Permanent Bhudhaar" means a Bhudhaar Number assigned from a distinct series to indicate that the Geo-referencing of the parcel of land or lands appurtenant to the property has been completed;

(1-e). "Temporary Bhudhaar" means a Bhudhaar Number assigned from a distinct series to indicate that the Geo-referencing of the parcel of land or lands appurtenant to the property has not been completed;".

Insertion of New section 3-A.

**3.** In the Principal Act, after section 3, the following new section shall be added namely,-

Generation and updation of Bhudhaar,

"3-A. Bhudhaar shall be generated automatically as per the updated record of Rights under Section 3(1), Section 5 and Section 5-A and shall be automatically updated electronically.".

Insertion of New sections 6E and 6F..

**4.** In the Principal Act, after section 6-D, the following new sections shall be added, namely,-

Assignment of Bhudhaar to parcels of land.

"**6-E**. Every parcel of land to which the Act applies shall be assigned automatically a Bhudhaar, in such manner as may be prescribed:

Provided that the manner of the assigning permanent Bhudhaar defined under clause (1) shall take into consideration the geographical location of the parcel of the land, its shape determined by the coordinates of its corner points, ownership as per the Record of Rights.

Provided further that Bhudhaar Numbers both temporary and permanent from specially reserved series may be assigned to parcels of land belonging to Government, Central or State, Local Bodies, or Community, or land classified as Endowment or Wakf.

Generation of Bhudhaar,

6-F. (1) Bhudhaar Cards both temporary and permanent shall be generated in respect of all the parcels of the land to which Bhudhaars have been assigned and shall be made accessible online to the Pattadars or owners of such land, in such manner as may be prescribed.

(2). Single Bhudhaar Card shall be issued for all the parcels of land held by the same pattadar or Owner taking the village as a unit for this purpose.

(3). The Bhudhaar Card, including e-Bhudhaar Card and m-Bhudhaar Card will have the same legal value and and status as a Pattadar Pass Book-cum Title Deed would have in respect of such parcels of land, as at the time of its preparation.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The program of modernization of Land Records has always been given due priority by the Government, considering that a great majority of the population is connected with land, whether for agricultural, housing or industrial purposes. Maintenance of land records in an accurate, up-to-date and accessible manner is the primary responsibility of Government. Bhuseva project has been taken up to create a single source of truth on land information and to provide a number of integrated land-related services to the citizens. Central to the theme of Bhuseva is a 11-digit unique number, called Bhudhaar, assigned to each parcel of land and every property. Bhudhaar is proposed to be used in all land-related transactions, in a phased manner, to increase the efficiency, effectiveness and transparency of land administration by all the departments dealing with land and property. To provide legal status to Bhudhaar and for its use in land-related transactions, the related Acts and Rules need to be changed to reflect the needs to keep pace with the advancements in technology and to make all the legislations more effective, efficient, transparent and citizen-friendly.

Accordingly, it has been decided to amend the Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books Act, 1971, suitably.

This Bill seeks to achieve the above decision.

K.E. KRISHNA MURTHY
Deputy Chief Minister,
Revenue Stamps, Registration & Endowments

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 (2),2 and 4 of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carryout the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

K.E. KRISHNA MURTHY
Deputy Chief Minister,
Revenue Stamps, Registration & Endowments

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.**

The Andhra Pradesh Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 2019, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

K.E. KRISHNA MURTHY
Deputy Chief Minister,
Revenue Stamps, Registration & Endowments

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2019, ఫిబ్రవరి నెల, 7వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 17వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసు పుస్తకముల చట్టము, 1971ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసు పుస్తకముల (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ.
1971లోని 26వ చట్టము.

2. (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసు పుస్తకముల చట్టము, 1971 లోని 2వ పరిచ్ఛేదములో,

(i) ప్రస్తుతమున్న ఖండము (1)ను ఉపపరిచ్ఛేదము (1-ఎఫ్)గా తిరిగి అంకె వేయవలెను.

(ii) ఆ విధముగా తిరిగి అంకె వేయబడిన ఉపపరిచ్ఛేదము (1-ఎఫ్)కు ముందు ఈ క్రింది ఖండములను చొప్పించవలెను, అవేవనగా,-

"(1). "భూధార్" అనగా విహితపరచబడునట్టి రీతిలో హక్కుల రికార్డులో ఉన్నట్లుగా ఏదేని భూభాగమునకు ఒసగబడిన విశిష్ట గుర్తింపు సంఖ్య అని అర్థము;

(1-ఎ) "భూధార్ కార్డు" అనగా అట్టి కార్డు తయారు చేయబడిన తేదీ మరియు సమయంగల ముద్రతో పాటుగా అట్టి భాగము లేదా భాగములకు ఒసగబడిన "భూధార్" సంఖ్య లేదా సంఖ్యలను నిర్దిష్టపరుస్తూ హక్కుల రికార్డులలో ఉన్నట్లుగా ఒక భూభాగము లేక భాగములను వివరిస్తూ విహితపరచబడునట్టి ప్రరూపములో తయారుచేయబడిన ఒక దస్తావేజు అని అర్థము, మరియు ఇందులో ఇ-భూధార్ కార్డు మరియు ఎమ్-భూధార్ కార్డు చేరి ఉంటాయి;

(1-బి)"ఇ-భూధార్ కార్డు" అనగా ఒక ఎలక్ట్రానిక్ ప్రరూపంలో ఉత్పాదన చేయబడి మరియు నిర్వహించబడిన భూధార్ కార్డు అని అర్థము;

(1-సి)"ఎమ్-భూధార్ కార్డు" అనగా ఒక ఎలక్ట్రానిక్ ప్రరూపంలో ఉత్పాదన చేయబడి మరియు నిర్వహించబడిన భూధార్ కార్డు అని అర్థము. దీనిని మొబైల్ పరికరంపై డౌన్‌లోడు చేసుకొని ఉపయోగించవచ్చును;

(1-డి)"శాశ్వత భూధార్" అనగా ఆస్తికి అనుబంధంగా ఉన్నట్టి భూ లేదా భూముల భాగం యొక్క భౌగోళిక నిర్దేశ వివరమును పూర్తిచేయుట జరిగినదని తెలియజేయడానికై ఒక ప్రత్యేక శ్రేణుల నుండి ఒసగబడిన భూధార్ సంఖ్య అని అర్థము;

(1-ఇ)"తాత్కాలిక భూధార్" అనగా ఆస్తికి అనుబంధంగా ఉన్నట్టి భూ లేదా భూముల భాగం యొక్క భౌగోళిక నిర్దేశ వివరమును పూర్తిచేయుట జరగలేదని తెలియజేయడానికై ఒక ప్రత్యేక శ్రేణుల నుండి ఒసగబడిన భూధార్ సంఖ్య అని అర్థము.".

3-ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

3. ప్రధాన చట్టములోని 3వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా,-

భూధార్‌ను సృష్టించుట మరియు అప్‌డేట్ చేయుట.

"3-ఏ. భూధార్‌ను, 3(1)వ పరిచ్ఛేదము, 5వ పరిచ్ఛేదము మరియు 5(ఎ) పరిచ్ఛేదముల క్రింద అప్‌డేట్ చేయబడిన హక్కుల రికార్డు ప్రకారము స్వయంచాలకముగా ఉత్పాదన చేయబడవలెను మరియు ఎలక్ట్రానికల్‌గా స్వయంచాలకముగా అప్‌డేట్ చేయవలెను.".

6ఈ మరియు 6ఎఫ్ అను కొత్త పరిచ్ఛేదములను చొప్పించుట.

4. ప్రధాన చట్టములోని 6-డీ పరిచ్ఛేదము తరువాత ఈ క్రింది కొత్త పరిచ్ఛేదములను చేర్చవలెను, అవేవనగా,-

భూభాగములకు భూధార్‌ను ఒసగుట.

"6-ఈ. చట్టము వర్తించే ప్రతియొక భూభాగము విహితపరచబడునట్టి రీతిలో ఒక భూధార్‌ను స్వయంచాలకముగా ఒసగబడవలెను:

అయితే, ఖండము (1) క్రింద నిర్వచించబడిన శాశ్వత భూధార్‌ను ఒసగే విధానములో భూభాగపు భౌగోళిక ఉనికి, దాని మూల బిందువుల యొక్క నిరూపకముల ద్వారా దాని స్వరూపం, హక్కుల రికార్డు ప్రకారం యాజమాన్యాలను పర్యాలోచన లోనికి తీసుకొనవలెను.

అంతేకాక, ఇంకనూ కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక సంస్థలు లేదా సామాజిక వర్గం లేదా దేవదాయ లేదా వక్ఫ్ భూమిగా ప్రత్యేకంగా వర్గీకరించబడిన శ్రేణులకు తాత్కాలిక మరియు శాశ్వత భూధార్ సంఖ్యలను ఒసగడం జరుగుతుంది.

భూధార్ కార్డును ఉత్పాదన చేయుట.

6-ఎఫ్.(1) తాత్కాలిక మరియు శాశ్వత భూధార్ కార్డులను రెండింటినీ భూధార్ ఒసగబడినట్టి భూభాగములకు సంబంధించి ఉత్పాదన చేయవలెను. మరియు విహితపరచబడునట్టి రీతిలో అట్టి భూమి పట్టాదారులు లేదా యజమానులకు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచవలెను.

(2) ఈ ప్రయోజనానికి ఒక యూనిట్‌గా గ్రామాన్ని తీసుకుని, అదే పట్టాదారు లేదా యజమాని కలిగి ఉన్నట్టి అన్ని భూభాగములకు ఏక భూధార్ కార్డును జారీ చేయవలెను.

(3) ఇ-భూధార్ కార్డు మరియు ఎం-భూధార్ కార్డులతో సహా భూధార్ కార్డు, తయారుచేసే సమయంలో అట్టి భూ భాగాలకు సంబంధించి కలిగి ఉండే పట్టాదారు పాస్ పుస్తకం-హక్కు దస్తావేజుగా అదే శాసనిక విలువను మరియు స్థాయిని కలిగి ఉండవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

అధిక మెజారిటీ జనాభా, భూమితో అది వ్యవసాయ, గృహ నిర్మాణ లేదా పారిశ్రామిక ప్రయోజనాల కొరకు అయినదైనా అట్టి భూమితో అనుబంధం కలిగిఉండే అంశాన్ని పరిశీలనలోకి తీసుకుంటూ ప్రభుత్వం ఎల్లప్పుడూ భూమి రికార్డుల ఆధునీకరణ కార్యక్రమానికి తగిన ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతున్నది. భూమి రికార్డులను ఖచ్చితంగా, అప్‌డేట్‌గా మరియు అందుబాటులో ఉండే రీతిలో నిర్వహించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతగా ఉన్నది. భూ సమాచారంపై ఒకే వాస్తవ ఒనరును కల్పించడానికి మరియు పౌరులకు ఏకీకృత భూ సంబంధిత సేవల కొరకు ఒక సంఖ్యను సమకూర్చేందుకును భూసేవా ప్రాజెక్టును చేపట్టడం జరిగింది. భూసేవ, ఇతివృత్తానికి మధ్యలో, ప్రతియొక భూభాగం మరియు ప్రతి ఆస్తికి ఒసగబడినట్టి భూధార్ అనే ఒక 11 అంకెల విశిష్ట సంఖ్య ఉన్నది. భూమి మరియు ఆస్తితో వ్యవహరించే అన్ని శాఖల ద్వారా భూ పరిపాలన సామర్థ్యంను, ప్రభావవంతమును మరియు పారదర్శకతను పెంచడానికై దశల వారీగా అన్ని భూ సంబంధిత వ్యవహారాలలో ఉపయోగించడానికి భూధార్‌ను ప్రతిపాదించడం జరిగింది. భూధార్‌కు చట్టబద్ధమైన స్థాయిని కల్పించడానికై మరియు భూ సంబంధిత వ్యవహారాలలో ఉపయోగించడానికి గాను సాంకేతిక పరిజ్ఞానంలోని పురోగమనాలతో పనిసాగేటట్లు చూడటానికి మరియు అన్ని శాసనములను మరింత సమర్థవంతంగా, ప్రభావవంతంగా, పారదర్శకంగా మరియు పౌరహితంగా చేయడానికి అయిన అవసరాలను ప్రతిబింబించడానికై సంబంధిత చట్టములు మరియు నియమములను మార్చవలసి ఉంది.

ఆ ప్రకారంగా, ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసు పుస్తకముల చట్టము, 1971ని తగిన విధంగా సవరించాలని నిర్ణయించడం జరిగింది.

పై నిర్ణయాన్ని అమలుపరచడానికి ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

కె.ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవదాయ ధర్మదాయ శాఖ.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2), 2 మరియు 4 అందులో నిర్దిష్టపరచబడిన విషయములకు సంబంధించి అధిసూచన జారీ చేయుటకు మరియు చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నది.

ఆ విధముగా జారీ చేయుబడిన అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి. అది రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచబడి, అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకు లోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రక్రియా పరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

కె.ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవదాయ ధర్మదాయ శాఖ.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ భూమి హక్కుల మరియు పట్టాదారు పాసు పుస్తకముల (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కె. ఇ. కృష్ణమూర్తి
ఉప ముఖ్యమంత్రి
రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషను
మరియు దేవదాయ ధర్మదాయ శాఖ.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌చార్జి).

---x---

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.